- మూడు పారిశ్రామిక క్లస్టర్లుగా తెలంగాణ
- హాస్టల్ నుంచి 26 మంది బాలికల అదృశ్యం
- శబరిమల అయ్యప్ప ప్రసాదంపై పరిమితి
- పోలీసు పహారా మధ్య యూరియా పంపిణీ
- సొంత రాబడిలో దేశంలోనే తెలంగాణ టాప్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




ఫార్మా కంపెనీలకు కొత్త ప్రమాణాలు

నోటిఫికేషన్ జారీచేసిన కేంద్రం

> 14


ఆదివారం SUNDAY 7.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 193 ‖ వెల (Price) రూ.8.00 | ఏకాదశి

ఆదివారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 5-56. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి రాత్రి 12-45 వరకు. నక్షత్రం: విశాఖ రాత్రి 10-08 వరకు. వర్జ్యం: రాత్రి 2-08 నుంచి రాత్రి 3-44 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-31 నుంచి సాయంత్రం 5-55 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-26 నుంచి సాయంత్రం 5-10 వరకు. అమృతకాలం: పగలు 1-03 నుంచి పగలు 2-42 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


పూటకో మార్పు.. రోజుకో నిర్ణయం

# రద్దుల బాటలో..

## మళ్లీ జిల్లాల పునర్విభజన.. అధ్యయనానికి జ్యుడీషియల్ కమిషన్: సీఎం రేవంత్

- TS09RR0009.. సిరీస్‌లో..



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కొత్త సిరీస్‌తో కాన్వాయ్ వచ్చేసింది. 9 ఆయన లక్కీ నంబర్ కావొచ్చేమో! అన్నింటికి "TS09RR0009" నంబర్ ఉండేలా వాహనశ్రేణిని అధికారులు సిద్ధం చేశారు.

### కాంగ్రెస్ సర్కార్ రద్దుల పర్వం

- బీసీ బంధు పథకాన్ని నిలిపేసిన ప్రభుత్వం
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కాలువల టెండర్లు రద్దు చేయాలని నిర్ణయం?
- ఇప్పటికే ఆగిన దళితబంధు, గృహలక్ష్మి
- ఎయిర్‌పోర్ట్‌కు డైరెక్ట్ మెట్రో లైన్ రద్దు
- న్యూట్రిషన్, కేసీఆర్ కిట్ కొనుగోళ్లు బంద్
- ఫార్మాసిటీ రద్దు ప్రకటన.. తర్వాత వెనక్కి
- సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులకు బ్రేక్
- పెట్టుబడి సాయంపైనా పరిమితికి యోచన

> 11

రైతుబంధు ఆగింది. దళితబంధు రద్దయ్యింది. గృహలక్ష్మి, న్యూట్రిషన్ కిట్ పథకాలదీ అదే దారి. ఇప్పుడిక బీసీబంధు బంద్ కానున్నది. ఎయిర్‌పోర్టుకు డెడికేటెడ్ మెట్రో లైన్ అటకెక్కింది. ధరణి డోలాయమానంలో ఉన్నది. ఫార్మాసిటీపై క్లారిటీ లేదు. సీడీఎఫ్, ఎస్డీఎఫ్ పనులను రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసింది. పాలమూరు-రంగారెడ్డి కాలువల టెండర్లనూ రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. నెలరోజులు పూర్తి చేసుకున్న రేవంత్ సర్కార్ రోజుకో రద్దు నిర్ణయాన్ని ప్రకటిస్తున్నది. ఈ వరుసలో ఇప్పుడు మరో సంచలన నిర్ణయం! జిల్లాలు, మండలాలను మళ్లీ పునర్విభజన చేస్తామంటూ ఆదివారం ఓ మీడియా చానల్‌లో రేవంత్ చేసిన ప్రకటన కలకలం రేపుతున్నది.

## హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ ఇక లేనట్టే

- ఏబీబీ ఎఫ్ఐఏ అధికారిక ప్రకటన
- రాష్ట్ర ప్రభుత్వం ఒప్పంద ఉల్లంఘన

> 14



శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు, బీఆర్ఎస్ నేతలు పురాణం సతీశ్, బాల్క సుమన్ తదితరులు

# మొండి చెయ్యి.. తొండి నోరు

## ఇదే కాంగ్రెస్ అసలు విధానం.. అందుకే రోజుకో పథకం రద్దు: బీఆర్ఎస్

- కేసీఆర్ పథకాలను రేవంత్ ఎత్తివేయడం దారుణం
- దళితబంధు మొత్తాన్ని పెంచుతామన్నవారు.. ఆపాలని ఉత్తర్వులు ఇవ్వడంలో ఆంతర్యమేమిటి?
- సీఎం నోటివెంట వచ్చిన పదం జీవోతో సమానం
- మాట మార్చటం సరికాదు: ఎమ్మెల్యే కడియం

హైదరాబాద్, జనవరి 6 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీది మొండి చెయ్యి.. ఆ పార్టీ నేతలది తొండినోరు అని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలను ప్రారంభించకపోగా బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన పథకాలను రద్దుచేయాలని చూస్తున్నదని విమర్శించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎంపీ బొర్లకుంట వెంకటేశ్ నేత, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీలు పురాణం సతీశ్, ఎం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కడియం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై భగ్గుమన్నారు. ప్రజాదర్బార్ పేరిట సర్కారు దగా చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చింది కేవలం 6 గ్యారెంటీలు కాదని, వాటి కింద 420 హామీలు ఉన్నాయని, వాటిని అమలు చేయకుండా కాలయాపన చేయడానికే శ్వేతపత్రాలు విడుదల చేసిందని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ప్రారంభించిన గృహలక్ష్మి పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు > 2వ పేజీలో



త్వరలో జిల్లాల పర్యటనకు

## కేసీఆర్

- ఫిబ్రవరిలో ప్రజల్లోకి గులాబీ బాస్
- తెలంగాణ భవన్‌లో ప్రతి కార్యకర్తనూ కలుస్తారు
- కక్ష సాధింపును ఎదుర్కొంటాం
- ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదు
- పార్టీని సంస్థాగతంగా నిర్మిస్తాం
- మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి

> 2



## రాష్ట్రవ్యాప్తంగా స్తంభించిన పనులు

- సీడీఎఫ్, ఎస్డీఎఫ్ పనులు నిలిపివేయాలని సర్కారు ఆదేశం
- రాష్ట్రవ్యాప్తంగా 10 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు బ్రేక్
- శాఖలవారీగా వివరాల సేకరణ.. ప్రారంభం కాని పనులు రద్దు!

> 11

## ప్రజాపాలన దరఖాస్తులు 1.25 కోట్లు

ముగిసిన గ్రామసభలు.. సందేహాలతోనే అప్లికేషన్ల పర్వం పూర్తి > 2

## పాలమూరులో ఉపసర్పంచ్ భర్త ఆత్మహత్యాయత్నం

- చేసిన పనికి.. ఆగిన బిల్లు
- చెల్లింపులు నిలిపేయాలని కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి
- జడ్చర్ల దవాఖానలో చికిత్స

> 11

## కొత్త ఓటుకు 7.69 లక్షల దరఖాస్తులు

- ముగిసిన నమోదు గడువు
- లోక్‌సభ ఎన్నికలకు ఫిబ్రవరి 8న తుది జాబితా

> 3



## బీసీ గురుకుల ఖాళీలకు దరఖాస్తులు

- 6, 7, 8 తరగతుల్లో 4 వేల సీట్ల భర్తీ ప్రక్రియ
- విద్యార్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం


> 12




## మే రెండోవారంలో పాలిసెట్

- త్వరలో పరీక్ష తేదీల ప్రకటన
- అడ్మిషన్లు పెంచేందుకు 'పాలిక్వెస్ట్' పేరిట ఉచిత శిక్షణ

> 12





- 'ఆదిత్య' విజయం




దినకరుడికి ఇస్రో సూర్యనమస్కారం చేసింది. సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1.. 127 రోజులు ప్రయాణించి గమ్యాన్ని చేరింది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లగ్రాంజ్ పాయింట్ వద్ద నిర్దేశిత కక్ష్యలోకి శనివారం విజయవంతంగా ప్రవేశించింది. సూర్యుడి అధ్యయనానికి ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇదే.

# మామిడికి చలి తీవ్రత.. కానరాని పూత



- సాధారణంగా అక్టోబర్‌లోనే సీజన్ ప్రారంభం
- డిసెంబర్ చివరి నాటికే పిందె దశకు తోటలు
- ఈసారి జనవరి వచ్చినా రాని మామిడి పూత
- వాతావరణ మార్పులే కారణమంటున్న శాస్త్రవేత్తలు
- ఆందోళనలో మామిడి రైతులు, పండ్ల వ్యాపారులు

> 2

వాతావరణ మార్పులు, పెరిగిన చలితీవ్రత ఈసారి మామిడి రైతులను కోలుకోలేని దెబ్బకొట్టింది. అక్టోబర్‌లో పూత ప్రారంభమై జనవరినాటికి పిందెలతో నిగనిగలాడాల్సిన చెట్లు బోసిపోయి కనిపిస్తున్నాయి. పూత,కాత కోసం కండ్లు కాయలు కాసేలా చూస్తున్న తెలంగాణ రైతులకు ఇది శరాఘాతంగా మారింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే నిండా మునగడం ఖాయమని మామిడి రైతులు ఆవేదన చెందుతున్నారు.

## మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు లేదు

- ముఖ్యమంత్రి ప్రతిపాదన లేకుండా క్యాబినెట్ సభ్యుడిని భర్తరఫ్ చేయలేరు
- సెంథిల్ బాలాజీని తమిళనాడు గవర్నర్ తొలగించిన కేసులో సుప్రీంకోర్టు స్పష్టీకరణ

> 7

